# మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్

ప్రకటన సంఖ్య డి/123/2018 తేది 05-05-2018

## మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 6, 7, 8వ తరగతిలో 2018-19 విద్యా సంవత్సరానికి మిగిలిపోయిన/ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశ ప్రకటన

1. మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బిసి బాల, బాలికల పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికిగాను 6వ, 7వ, 8వ తరగతి (ఇంగ్లీషు మీడియం)లో **మిగిలిపోయిన/ఖాళీగా ఉన్న సీట్ల**లో ప్రవేశం కొరకు బిసి, ఎస్‌సి, ఎస్‌టి మరియు ఇబిసి లకు చెందిన తెలంగాణలోని 31 జిల్లాల విద్యార్థినీ విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము. **తేది 10-06-2018** నాడు జరిగే ప్రవేశ పరీక్షలో కనబరచిన ప్రతిభ మరియు రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థులు ఎంపిక చేయబడతారు.
2. ***పాఠశాలల వారీగా, తరగతుల వారీగా, కేటగిరి వారీగా ఖాళీల వివరాలను అనుబంధం-3 లో చూడగలరు.***
3. ***పాత జిల్లాల ప్రాతిపదికన ఏ కేటగిరీలో ఖాళీలు ఉన్నాయో, ఆ కేటగిరీకి సంబంధించిన వారే దరఖాస్తు చేసుకోగలరు. వేరే కేటగిరీల వారు దరఖాస్తు చేయరాదు. ఒక వేళ దరఖాస్తు చేసినచో, సంస్థకు ఎటువంటి బాధ్యత లేదు. అట్టి దరఖాస్తులు పరిగణలోకి తీసుకోబడవు.***

4. **ప్రవేశమునకు అర్హత :**
   a) 6వ తరగతి లో ప్రవేశము కోరు విద్యార్థులు సంబంధిత జిల్లాలోని ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 సం.లో 5 వ తరగతి **చదివి** ఉండాలి.
   b) 7 వ తరగతి లో ప్రవేశము కోరు విద్యార్థులు సంబంధిత జిల్లాలోని ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 సం.లో 6వ తరగతి **చదివి** ఉండాలి.
   c) 8 వ తరగతి లో ప్రవేశము కోరు విద్యార్థులు సంబంధిత జిల్లాలోని ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 సం.లో 7వ తరగతి **చదివి** ఉండాలి.
   d) విద్యార్థులు ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2016 -17 మరియు 2017-18 విద్యా సంవత్సరముల లో నిరవధికంగా విద్యను అభ్యసించి ఉండవలెను.

**వయస్సు:**

- **6వ తరగతికి:** 31/08/2018 **నాటికి** 12 **సంవత్సరాలకు మించకూడదు. ఎస్సీ/ఎస్టీలకు 2 సంవత్సరాల మినహాయింపు కలదు.**
- **7వ తరగతికి:** 31/08/2018 **నాటికి** 13 **సంవత్సరాలకు మించకూడదు. ఎస్సీ/ఎస్టీలకు 2 సంవత్సరాల మినహాయింపు కలదు.**
- **8వ తరగతికి:** 31/08/2018 **నాటికి** 14 **సంవత్సరాలకు మించకూడదు. ఎస్సీ/ఎస్టీలకు 2 సంవత్సరాల మినహాయింపు కలదు.**

5. విద్యార్థుల తల్లిదండ్రుల/సంరక్షకుల సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంత విద్యార్థు కు రూ.1,50,000/- పట్టణ ప్రాంత విద్యార్థు కు రూ.2,00,000/- కు మించరాదు. దరఖాస్తు చేయడానికి ముందుగా పూర్తి వివరాలతో కూడిన సమాచార పత్రం కొరకు mjptbcwreis.cgg.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
6. **దరఖాస్తు చేయు విధానం:** అభ్యర్థులు పై అర్హతలను పరిశీలించుకుని సంతృప్తి చెందిన తరువాత ఏదేని PAYMENT GATEWAY ద్వారా కానీ, ఆన్‌లైన్ ద్వారా కానీ రూ. 50/- చెల్లించి, mjptbcwreis.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో తేది 10-05-2018 నుండి **31-05-2018** లోగా దరఖాస్తు చేసుకోవాలి.
7. హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ తేది: 07-06-2018

పూర్తి వివరాల కొరకు ఏదైనా మహాత్మా జ్యోతిబాఫూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయం నందు కానీ హైదరాబాద్, రూం. నెం. 206, 2వ అంతస్తు, డి. ఎస్. ఎస్. భవన్, మాసాబ్ ట్యాంక్, హైదరాబాద్ లో గల సంస్థ కార్యాలయంలో, కార్యాలయ పని వేళల్లో స్వయంగా కానీ లేదా ఈ క్రింది ఫోన్ నెంబరులో సంప్రదించగలరు. 040-23322377, 23328266.

సం/- మల్లయ్య బట్టు

కార్యదర్శి,

మహాత్మా జ్యోతిబాఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల

సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్

సంయుక్త కార్యదర్శి